విశాలాంధ్ర విజయనగరం

బుధవారం 5, ఫిబ్రవరి 2025

పేజి నెం. 8

సారధి రోడ్డులో ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర-రాజాం : దిన, దినా అభివృద్ధి చెందుతున్న రాజాంలో ట్రాఫిక్ సమస్య చాలా సమస్యగా మారింది రాజాం శ్రీనివాస థియేటర్ రోడ్డులోని ఏ వాహనంపై అయినా వెళ్లాలంటే పెద్ద సవాలే చెయ్యాలి. విద్యార్థులు, ఉద్యోగస్తులు రోజు ఈ రోడ్డులో వెళ్లాలంటే చాలా ఇబ్బందులకి గురవుతున్నారు. దీనికి కారణం రోడ్డుకి ఇరువైపులా తోపుడు బళ్ళు పై అమ్మే వ్యాపారస్తులు, కూరగాయలు అమ్మే వాళ్ళు రోడ్డుపైన వ్యాపారాలు చేస్తూ ఉండటంతో ఈ రోడ్డులో ఏ వాహనాలు వచ్చే పరిస్థితి లేకపోవడంతో నిత్యం ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది.ఈ విషయం పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. మంగళవారం ఉదయం ఆక్రమణలను పోలీసులు తొలగించారు.రోడ్డుని ఆక్రమించి, అసౌకర్యం కలిగిస్తే తీవ్ర చర్యలుంటాయని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.అశోక్ కుమార్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

చిన్నారికి చిరు సాయం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఊపిరి తిత్తుల వ్యాధితో బాధపడుతున్న 45 రోజుల చిన్నారికి జిల్లా ఆర్యవైశ్య చారిటీ (గ్రూప్ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. స్థానిక రౌతు వీధికి చెందిన తెలుగింటి గోవిందరావుకు 45రోజుల క్రితం కుమారుడు జన్మించాడు. పుట్టుక నుండి ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న కారణంగా సర్జరీ చేయవలసి వచ్చింది. ఆర్థికంగా వెనుకబడిన గోవిందరావు చారిటీ గ్రూప్ ను సంప్రదించారు. మంగళవారం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద అబ్బాయి కుటుంబ సభ్యులకు రూ. 52 వేలు అందజేశారు. గ్రూప్ అధ్యక్షులు ఆలవిల్లి శేఖర్, కార్యదర్శి డిప్పి రాజు, కోశాధికారి సముద్రాల నాగరాజు, పట్టణ ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి మావర్ల చంద్రశేఖర్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు కుమ్మరగుంట శ్రీనివాసరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు విజ్జపు విజయ్ కుమార్, కార్యదర్శి కె.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్‌నకు ఏర్పాట్లన్నీ సక్రమంగా చేయాలి : ఆర్డీఓ

విశాలాంధ్ర-లక్కవరపుకోట : ఎమ్మెల్సీ పోలింగ్‌నకు ఏర్పాట్లన్నీ సక్రమంగా జరగాలని తహ సిల్దార్ లకు ఆదేశాలు జారీ చేశామని విజయనగరం రెవెన్యూ డివిజనల్ అధికారి డి కీర్తి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని 73వ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ పట్టభద్రుల ఓ టర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటును వినియోగించు కోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నామని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అందరు అధికారులు ఆ నియమ నిబంధనలు పాటించాలని అలాగే పోటీలు నిలబడే అభ్యర్థులు, అన్ని రాజకీయ పార్టీల సక్రమంగా పోలింగ్ జరిగే విధంగా ప్రభుత్వ అధికారులకు పోలింగ్ సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డి.ఎం.పి.ప్రసాద్ రావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ డే సందర్భంగా ర్యాలీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నుండి జిల్లా సర్వజన ఆసుపత్రి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. యస్. జీవన రాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి గూర్చి వివరంగా అనగా క్యాన్సర్ రకాలను (నోటి క్యాన్సర్, సర్విక్ కల్ క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్) ప్రమాదకరమని దానిని గుర్తించడానికి ప్రస్తుతం గ్రామాల్లో సర్వే జరుగుతుందన్నారు. గుర్తించిన కేసెస్ ను పరీక్షించుటకు మంగళ, గురువారాలలో జిల్లా సర్వజన ఆసుపత్రిలో ప్రత్యేక విభాగం-222ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ ఈసేవలు వినియోగించుకోవాలని, ప్రజలందరూ వారి జీవనశైలిని మార్చుకొని ఆరోగ్యకరమైన అలవాట్లు అవలంభించాలని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో డా.వి.వి.వి. సుబ్రమణ్యం పిడిఎన్సిడి, జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. అప్పలనాయుడు ప్రభుత్వ వైద్య కళాశాల యస్.పి.ఎం. డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మాధవీలత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అలమండ పిహెచ్‌సిని డిఎంహెచ్‌వో తనిఖీ

విశాలాంధ్ర-జామి: మండలంలోని అలమండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా.జీవనరాణి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆసుపత్రి పరిసరాలను పరిశీలన చేసిన ఆమె అనంతరం రికార్డులను తనిఖీ చేసారు. వివిధ రకాల పథకాల పనితీరును వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఆశాల సమాచారం, వివరాలను తెలుసుకున్నారు. ఆర్‌సిహెచ్ ఇండికేటర్ అన్నీ 98శాతం దాటేలా చూడాలని తెలిపారు. పిహెచ్‌సిలో జరిగే ప్రసవాలపై ఆరా తీసారు.

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల గోడ పత్రికలను ఎమ్మెల్యే ఆవిష్కరణ

విశాలాంధ్ర-బొబ్బిలి : చీకటి పాలకుల సామ్రాజ్యాన్ని ఢీల్లి, కాషాయ కాంతులతో హిందువుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపిన, హైందవ సామ్రాజ్య చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదినం సందర్భంగా హనుమాన్ దీక్షా సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 19న రాజా కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న జోనల్ బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహణ కు కూటమి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) నిన్న బొబ్బిలి కోటలో ఆవిష్కరించారు. ముగడ అనిల్, పొట్నల రవి మరియు హనుమాన్ దీక్షా సమితి యువతకలిసి మొట్టమొదటి సారిగా బొబ్బిలిలో ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని నిర్వహించడలిచి, ఎమ్మెల్యే బేబీనాయనని సంప్రదించగా, యువత తలపెట్టిన ఈ కార్యక్రమానికి వారిని అభినందించి, తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే బేబీ నాయన హామీ ఇచ్చి ప్రోత్సహించారు. ఎమ్మెల్యే బేబీనాయన ఆధ్వర్యంలో హనుమాన్ దీక్షా సమితి యువత నిర్వహించనున్న, ఈ పోటీలో పాల్గొనేందుకు 5 జిల్లాలు (విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం) నుండి సుమారు150 మంది బాడీ బిల్డర్లు రానున్నట్లు నిర్వాహకులు విలేకరులకు తెలిపారు.

రైల్వే బడ్జెట్‌లో రాష్ట్రానికి రికార్డు స్థాయిలో కేటాయింపులు

శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి

విశాలాంధ్ర-వేపాడ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో కేటాయింపులు చేయడం అభినందనీయమని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి పేర్కొన్నారు. సోమవారం లక్కవరపుకోటలోగల తన క్యాంపు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఏపీలో రైల్వే అభివృద్ధికి రూ.9,417 కోట్లు కేటాయించారని తెలిపారు. ఈ కేటాయింపులు యూపీఏ కంటే 11శాతం ఎక్కువని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో 73 రైల్వేస్టేషన్ల రూపురేఖలు మార్చేందుకు ఈ బడ్జెట్‌లో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే రూ.8,455 కోట్ల రైల్వే ప్రాజెక్టులు మంజూరయ్యాయని, ఏపీకి మరిన్ని నమోభారత్, వందేభారత్ రైళ్ల రాకపోకలకు రైల్వే వేగం పెంచేందుకు చర్యలు తీసుకోనున్నారని పేర్కొన్నారు. కొత్త టెక్నాలజీతో రైల్వేల అభివృద్ధి, ఏపీలో అనేక రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 16 జిల్లాల మీదుగా 8వందే భారత్ రైళ్లు ప్రయాణిస్తున్నాయని, వాటి సంఖ్యను ఇంకా పెంచే దిశగా రైల్వేశాఖ ఆలోచనలు చేస్తోందన్నారు. రెండు రోజుల క్రితం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్, ఇప్పుడు ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్‌లో మన రాష్ట్రానికి రికార్డు స్థాయిలో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాలనలో రాష్ట్రం మరింత పురోగాభివృద్ధి సాధిస్తుందనడంలో ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పేర్కొన్నారు.

మొదలైన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ప్రచారంలో పాల్గొన్న పిడిఎఫ్ ప్రధాన కార్యదర్శి: చిరంజీవి

విశాలాంధ్ర-మెంటాడ : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మంగళవారం రాష్ట్ర ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి ఆధ్వర్యంలో మెంటాడ మండలం లోక్మ౦ది జడ్పీ హైస్కూల్‌లో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీనివాసులునాయుడు పోటీ చేయనున్నారని అందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్ని ఉపాధ్యాయ సంఘాలను ఒక తాటిపైకి తీసుకువచ్చి ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. గాదె శ్రీనివాసులునాయుడు గతంలో రెండు పర్యాయాలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిచి ఉపాధ్యాయ వ్యవస్థలో సమూలన మార్పులు తెచ్చారని ఇంకా అనేక సమస్య నుంచి బయట పడాలంటే తప్పనిసరిగా గెలిపించవలసిన బాధ్యత అందరి పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పైడి రాజు పిఆర్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు పరశురాం మెంటాడ మండల పిఆర్.టి.యు అధ్యక్షులు నిరిషరం కృష్ణ పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి కె. కనకారావువివిధ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వంగర ఎంఈఓ-2గా ఖండాపు జగదీశ్వరి

విశాలాంధ్ర-వంగర : వంగర మండల (అదనపు)విద్యాశాఖ అధికారి-2 గా ఖండాపు జగదీశ్వరి అదనపు బాధ్యతలు చేపట్టారు. మంగళవారం ఆమె మండల విద్యాశాఖాధి కారిగా బాధ్యతలు స్వీకరించారు. గత ఐదా రే ళ్లుగా ఇక్కడ మండల విద్యా శాఖాధికారిగా, గత రెండేళ్లుగా ఎంఈఓ-2గా పనిచేసిన వై.దుర్గారావు నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఖండాపుజగదీశ్వరి గతంలో రాజాం మండలం గురవాం కేజీబీవీ స్పెషలాఫీసర్‌గా, వంగర మండలంలోని అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేశారు. అంతేకాకుండా రేగిడి మండలం కందిశ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం గత కొన్ని సంవత్సరాలుగా అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఈమెను ఎంఈఓ-2గా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈమె ప్రస్తుతం ఎంఈఓ-2గా, అరసాడ హైస్కూల్ హెచ్ఎంగా పనిచేయనున్నారు. ఈ సందర్భంగా ఎంఆర్సి సిబ్బంది ఆమెను సన్మానించారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో సహ మండల విద్యాశాఖాధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరంతర ఆదాయం ఇచ్చే ఏటిఎం మోడల్ ఎరువులకు బదులు జీవామృతం

విశాలాంధ్ర-వంగర : వంగర మండలంలోని మరువాడ ప్రకృతి వ్యవసాయ యూనిట్‌లోని కింజంగి గ్రామంలో ఐసిఆర్‌పి వేమిరెడ్డి పోలినాయుడుతో రెండు సెంట్ల క్రిందట ఏటిఎం మోడల్ వేయించడం జరిగిందని యూనిట్ ఇన్చార్జి ఆర్వేపల్లి సింహాద్రి నాయుడు మంగళవారం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 20 సెంట్ల విస్తీర్ణంలో 4 అడుగులకి ఒక బెడ్ బెడ్‌కి మధ్య అడుగు బట్టి వేయించడం జరిగిందని ప్రతి బెడ్ ప్రక్కన వరుసగా వంగ మొక్క దానికి అడుగున్నర దూరంలో టమాటా మొక్క అడుగున్నారా లో మిరప బెడ్ మధ్యలో ఆకు కూరలు వేయించడం జరిగిందని బట్టి ప్రక్కన తీగ జాతి బీర, బీర, చిక్కుడు, గట్టు పైన ములంగి వేయించడం జరిగింది దీని నుండి వచ్చే కూర గాయల అకు కూరల నుండి ఆదాయం రావడం జరుగుతుందని చెప్పారు. ఈ మొక్కలకు రసాయనిక ఎరువులు యూరియా డియేపి కి బదులుగా జీవామృతం తయారు చేసారు దీనికి 100 లీటర్ల నీరు ఒక డ్రం లో వేసి అందులో రెండు కిలోల సెనగ పిండి ,రెండు కిలోల నల్ల బెల్లం ,10 లీటర్ల ఆవు మూత్రం ,10 కిలోల ఆవు పేడ వేసి పిడికెడు పుట్ట మట్టి వేసి బాగా కలిపి డ్రం లో వేసి రోజు ఉదయం సాయంత్రం ఒక కర్రతో సవ్య దిశలో కలపాలి దీని పై ఒక గోని సంచి తో కలపాలి వారం రోజులు కి జీవామృతం తయారు అవుతుంది. ఇలా తయారు అయిన జీవామృతం మొక్క కి చేయించి లేదా నీటిలో కలిపి పిచికారి అయినా చెయ్యొచ్చు అని మొక్క పెరుగుదలకు చీడ పీడలు రాకుండా పని చేస్తుంది అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో పోలినాయుడు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

మార్చి 6,7 తేదీలలో జామి ఎల్లారమ్మ జాతర ఉత్సవాలు

విశాలాంధ్ర-జామి : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదేవత జామి శ్రీఎల్లారమ్మ తల్లి జాతరను మార్చి నెలలో 6, 7,8 తేదీలలో నిర్వహించనున్నారు. అందులో భాగంగా మంగళవారం జామిలోని శివాలయంలో వేదపండితులు మావుడూరి భానుమూర్తి శర్మ చే దేవాదాయశాఖ అధికారులు గ్రామ పెద్దలు ముహూర్తం పెట్టించారు. 6వతేదీన గురువారం తొలేళ్ళ ఉత్సవాన్ని, 7వతేదీన శుక్రవారం పెద్ద తీర్థం, 8వ శనివారం చిన్న తీర్థం నిర్వహించాలని ముహూర్తం నిర్ణయించారు. అనంతరం ముహూర్తం ప్రతులను ఎల్లారమ్మ కమిటీ చైర్మన్ పెద్దింటి, గ్రామ సర్పంచ్ చిప్పాడలక్ష్మి, ఉపసర్పంచ్ అల్లు పద్మలకు పండితులు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు అల్లు సత్యాజీ,వాక అప్పారావు, సెక్యూరిటీ రమణతోపాటు చుక్క ప్రసాద్, వారిరెడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో మౌళిక వసతులు కల్పిస్తాం

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సారిపల్లిలోని పోలీసు శిక్షణ కేంద్రంను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆకస్మికంగా సందర్శించి, శిక్షణ కేంద్రంను, మౌళిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - సారిపల్లిలోని పోలీసు శిక్షణ కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులను కల్పిస్తామన్నారు. ప్రస్తుతం పోలీసు కానిస్టేబుళ్ళ వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చే శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. పోలీసు శిక్షణ కేంద్రంలోని తరగతి గదులను, కార్యాలయం, వంట గది, డైనింగ్ హాలు, స్టోర్ రూం, వాష్ రూంలను, స్నానపు గదులను, మినరల్ వాటర్ ప్లాంట్, లైబ్రరీ, పరేడ్ గ్రౌండు, ఫైరింగ్ రేంజ్ లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. శిక్షణ కేంద్రం ప్రారంభంలో కల్పించిన మౌళిక వసతులను పరిశీలించి, వాటికి అదనంగా శిక్షణకు అవసరమైన వసతులను కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. శిక్షణ కేంద్రంలో మంచాలు, పరుపులు, క్రీడా సామగ్రి, బెబుల్స్, కంప్యూటర్లు, ఫ్యానుల పని తీరును దీటిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రంలో సుమారు 200మంది పోలీసు కానిస్టేబుళ్ళు శిక్షణ పొందేందుకు అవసరమైన నిర్మాణాలను గతంలోనే చేపట్టినట్లుగా అధికారులు జిల్లా ఎస్పీకి వివరించారు. శిక్షణ కేంద్రంలో ప్రధానంగా మంచినీటి సమస్య ఉన్నట్లుగా అధికారులు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకురాగా, శిక్షణ కేంద్రంకు అవసరమైన మంచి నీటి వసతిని కల్పించేందుకు మున్సిపల్ అధికారులతోను ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి, చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.ఐ.ఆర్.కె.చౌదరి, భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, డిటిసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్‌లలో 'జిఎంఆర్ ఐటి'కి గుర్తింపు

విశాలాంధ్ర-రాజాం : టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ సబ్జెక్ట్ వారీగా ఇచ్చిన వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2025 లో ఇంజనీరింగ్ విభాగంలో జిఎంఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రాజాం చోటు దక్కించుకున్నట్లు జి.ఎం.ఆర్.ఐ.టి. మేనేజ్మెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2025 కోసం 97 దేశాల నుండి వివిధ ప్రాంతాలకు చెందిన 1488 విశ్వవిద్యాలయాలు పాల్గొనగా, 18 కఠినమైన పనితీరు సూచికల ఆధారంగా విశ్లేషించి ర్యాంకింగ్ లను ఇచ్చారని వారు తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హార్వర్డ్, స్టాన్ఫర్డ్, మిట్, మరియు ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తమ అగ్ర స్థానాలను కొనసాగించగా, ఉన్నత విద్య రంగంలో పెరుగుతున్న ప్రభావాన్ని సూచిస్తూ భారతదేశం నుంచి 87 విద్యా సంస్థలు ర్యాంకింగ్స్ పొందాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి 7 విశ్వవిద్యాలయాలు మరియు ఇతర విద్యాసంస్థలు ఈ ర్యాంకింగ్స్లో చోటు సంపాదించగా వాటిలో అటానమస్ విద్య సంస్థ అయిన జిఎంఆర్‌ఐటి ర్యాంకింగ్ ను దక్కించుకొని ప్రత్యేకంగా నిలిచిందని తెలిపారు. ఈ గుర్తింపు ద్వారా జిఎంఆర్ఐటి తన పరిశోధనలలో నైపుణ్యతను, విద్యా విధానం లో నవీకరణల పట్ల అంకిత భావాన్ని తెలియజేస్తుందని, ఈ ఘనతను సాధించడంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా వారికి జి.ఎం.ఆర్.ఐ.టి. మేనేజ్మెంట్ అభినందనలు తెలిపారు.

దంపతుల అవయవ దానం ఆదర్శనీయం

విశాలాంధ్ర-చీపురుపల్లి : భార్యాభర్తలైన ఇరువురు ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛందంగా అవయవ దానానికి ముందుకు రావడం పలువురికి ఆదర్శనీయమని చీపురుపల్లికి చెందిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరావు అన్నారు. చీపురుపల్లికి చెందిన మానవీయతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం విజయనగరం ప్రభుత్వ ఏఎస్‌ఎ మండల రెవెన్యూ ఆఫీసర్ నీల కూర్మానాథరావు, ఆయన సతీమణి కలెక్టర్ కార్యాలయంలో ఉప తాసిల్దారుగా పనిచేస్తున్న ఎం ఉమా కుమారిలు స్వచ్ఛందంగా అవయవదానం అంగీకార పత్రాలను అందజేశారు. బి.వి.గోవిందరావు ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నేత్ర మరియు అవయవదానం మహోద్యమ కార్యక్రమానికి మేము సైతం అంటూ విజయనగరం పట్టణ మండల రెవెన్యూ ఆఫీసర్ నీల కూర్మానాథ రావు మరియు సతీమణి ఉప తాసిల్దార్ గా కలెక్టర్ ఆఫీస్ లో పనిచేయుచున్న యం. ఉమా వారి ఇరువురు అవయవదాన దరఖాస్తుపై సంతకాలు చేసి అందజేయడం మరి కొంతమంది ఉద్యోగులకు స్ఫూర్తిదాయక మని గోవిందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు ముదిలి రాము తదితరులు పాల్గొన్నారు.

వి.ఎం.ఆర్.డి.ఏ ద్వారా నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం కార్పొరేషన్ పరిధిలో పలు రహదారులు పార్కుల అభివృద్ధికి విశాఖపట్నం మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ అయిన వి.ఎం.ఆర్.డి.ఏ ద్వారా చేపట్టదగిన ప్రతిపాదనలు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. మంగళవారం ఆయన ఛాంబర్‌లో వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తో చర్చించారు. స్థానిక బిగ్ బ్రిడ్జ్ జంక్షన్ నుండి ధర్మపురి, ఐనాడ వరకు, జె.ఎన్.టి.యు మెడికల్ కాలేజ్ రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే రింగ్ రోడ్డు వద్ద వి.ఎస్ ఆర్ పార్కు, అయ్యన్నపేట వద్ద పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆనందగజపతి ఆడిటోరియం ఆధునీకరణ, ఆడిటోరియం వద్ద డిజిటల్ లైబ్రరీ, స్టడీ సెంటర్, కమర్షియల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, కె.ఆర్.ఆర్.సి డిప్యూటీ కలెక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపుల్లో, బార్‌లలో అన్ని కంపెనీల మద్యం అమ్మకాలు చేయాలి

ఎక్సైజ్ శాఖ సిఐ పామోటి చిన్నమనాయుడు

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ పరిధిలో ఏడు మద్యం దుకాణాలు, మూడు బార్లను మంగళవారం ఎక్సైజ్‌శాఖ సిఐ పామోటి చిన్నమనాయుడు సిబ్బందితో పరిశీలన చేశారు. బార్‌లలో ఉన్న మొత్తం మద్యం సీసాలను పరిశీలన చేసినట్లు విలేకరులకు తెలిపారు. ఏ బార్‌లో కూడా ఏ మద్యం షాప్‌కి సంబంధించిన మద్యం సీసాలు లేవని. అలాగే అన్ని మద్యం షాపుల్లో అన్ని బ్రాండ్ ప్రొమోషన్ చేయాలని, వాటిని ఉంచి అమ్మాలని లైసెన్సీదారులకు, నౌకరునామాలను హెచ్చరించారు. మద్యం షాపులలో సరిపైన బ్రాండ్లు అమ్మకాలు చేయాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం దుకాణాలకు సంబంధించిన మద్యం సీసాలు బార్లలో ఉన్న ఎడల ఆ బార్లపై కేసులు నమోదు చేస్తామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పామోటి తెలిపారు.

బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు?

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్ కోట పట్టణం మరియు మండల పరిధిలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు కొనసాగుతున్నాయి. ఒక్క పట్టణంలోనే 20కు పైగా బెల్టు షాప్‌లు నమ్మశక్యంగా ఉండగా... ప్రతి గ్రామంలోనూ 4 నుండి 10 వరకు బెల్టు షాపులు యథేచ్ఛగా వ్యాపారాలు సాగిస్తున్నాయి. ప్రధానంగా కిరాణా షాపు బడ్డీలు, టీ.దుకాణాలు ముసుగులో విక్రయాలు జరుగుతున్నాయి. 24 గంటలు మద్యం అందుబాటులో ఉండటంతో యువత మద్యానికి బానిసగా మారుతూ కుటుంబాన్ని పక్కనపెట్టి మత్తు లో తూగుతున్నారు. వారి రోజువారీ పనులను మానుకొని ఉదయం నుండి రాత్రి వరకు అక్కడే గడుపుతుండటంతో వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయి. సంబంధిత అధికారులకు మామూళ్లు ముట్ట చెప్పడంతో బెల్టుషాపులను పట్టించుకునే వారే కరువయ్యారని మండల వాసులు విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో అక్రమంగా నడుస్తున్న బెల్టుషాపులు గల్లీ కి ఒకటి చొప్పున ఉండటంతో సుమారు 80 నుండి 100 కి పైగానే ఉన్నాయి. బెల్ట్ షాపుల్లో ప్రతి బాటిల్‌పై అదనంగా 30 రూపాయల నుండి 50 రూపాయల వరకు విక్రయాలు జరుపుతున్నారు. గ్రామంలో గల చిరు దుకాణాలు, పాన్ షాప్‌లు అడ్డాగా మారి 24 గంటలు మద్యం అందుబాటులో ఉండటంతో యువత మద్యానికి బానిసగా మారుతున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగుతున్న వారిపై పోలీసులు ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తున్నారు. బెల్ట్ షాపులపై నిఘా పెట్టి దాడులు నిర్వహించకపోవడంతో ప్రొహిబిషన్ %ం% ఎక్సైజ్ అధికారులపై సర్వత్రా విమర్శలు తావిస్తోంది. మద్యం షాపుల యజమానులు బెల్టు షాపుల కొంతమంది అధికారులకు మామూలు ముట్టజెప్పి బెల్టు షాపులను కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఫిర్యాదు చేస్తే నామమాత్రంగా బెల్ట్ తనిఖీలు చేపట్టి కొంత మద్యం సీజ్ చేయడం తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తద్వారా వారి వద్ద ఉన్న కాసికి దోచుకుంటున్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా బెల్టు షాపులను ఏర్పాటు చేసుకొని ఎక్కువవిధిగా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. అక్రమంగా మద్యం విక్రయించే వారిపై కేసులు నమోదు చేసే అధికారం ఎక్సైజ్ పోలీస్ శాఖకు ఉంది. బెల్టుషాపుల్లో మాత్రం యథేచ్ఛగా మద్యం అమ్ముతున్నారు. మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించడంతో బెల్టుషాపులకు కాసుల వర్షం కురిపిస్తుంది. 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో యువత పెడదారి పడుతోంది. ఇది చాలదన్నట్లు అనేక మారుమూల పంచాయతీలలో నాటు సారా కూడా విచ్చలవిడిగా దొరకడంతో మండలవాసులకు ఆరోగ్యం విషయంలో పక్కనపెట్టి కిక్కు విషయంలో భలే జోరుగా ఉన్నారని మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్ట్ షాపులు, నాటు సారాపై దాడులు నిర్వహించి వాటిని మూసివేసి కుటుంబాలను కాపాడాలని ప్రజలు, మహిళా సంఘాలు కోరుకుంటున్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచడానికి కృషి చేయాలి : కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విద్యార్థుల్లో సృజనా శక్తిని పెంపొందించడానికి లీడ్ ఇండియా ఫౌండేషన్ ద్వారా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్ అంబేద్కర్ తెలిపారు. మంగళవారం లీడ్ ఇండియా సంస్థ బృందం జిల్లా కలెక్టర్ ను కలిసారు. పిల్లల్లో లీడర్ షిప్ లక్షణాలు, విలువలు, నైపుణ్యం, ఆలోచనా శక్తిని పెంచడం తదితర అంశాల పై అవగాహన కలిగించడానికి లీడ్ ఇండియా ద్వారా కృషి చేస్తున్నామని కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ శిక్షణలు పిల్లలకు ఏ విధంగా పనిచేస్తాయో పరిశీలించి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని డి.ఇ.ఓ మాణిక్యం నాయుడు కు సూచించారు. ఈ సమావేశంలో లీడ్ ఇండియా ప్రతినిధులు బాలాజీ, ఉమ, తమ్మన్న శెట్టి, ఇందిరా మణి, అరుణ కుమారి, విజయలక్ష్మి, సూర్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మా వ్యాపారాలు తొలగించేశారు... మేము ఎలా బ్రతకాలి?

విశాలాంధ్ర-రాజాం : రాజాం మున్సిపాలిటీ పరిధి సారధి గ్రామం వెళ్ళే శ్రీనివాస థియేటర్ రోడ్ లో చిన్న, చిన్న దుకాణాలు పెట్టుకునీ బ్రతుకుతున్న వారి దుకాణాలను మంగళవారం ఉదయం అధికారులు తొలగించేశారు. దీంతో దుకాణదారులు అందరూ లబోదిబో అంటూ మా దుకాణాలు ఉన్న ఫలంగా తొలగించడంతో మేము వీధిన పడ్డామని, అమ్ముకోవడానికి తెచ్చిన సరుకులు అన్ని పాడైపోయాయని, రోజువారి ఆదాయం మీద బ్రతుకుతున్న మేము, మా జీవనాధారం కోల్పోయామని, ఉన్న పలంగా మమ్మల్ని ఖాళీ చేయించినట్లయితే మేము బ్రతికేది ఎలా అని అధికారులు మాకు న్యాయం చేయాలని దుకాణదారులు కోరుకుంటున్నారు.

కేంద్ర బడ్జెట్లో దళిత ఆదివాసీల సంక్షేమంపై వివక్ష

డిబిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : దళిత బహుజన శ్రామిక యూనియన్ మరియు నేషనల్ క్యాంపెయిన్ ఆన్ దళిత్ హ్యూమన్ రైట్స్ వారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ దళిత ఆదివాసీల కేటాయింపులు అనే అంశంపై పత్రికా సమావేశం స్థానిక డిబిఎస్‌యు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత ఆదివాసి బడ్జెట్ విశ్లేషణ నివేదికను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి చిట్టిబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత ఆదివాసీలపై కేంద్ర బడ్జెట్ లో వివక్షత చూపడం తగదని అన్నారు కేంద్ర ప్రభుత్వ 2025-26 సం.అంచనా బడ్జెట్ 54,96,936 కోట్లు కాగా, అందులో వివిధ సంక్షేమ పథకాలుకు 15,75,988 కోట్లు కేటాయించారన్నారు. నీతి అయోగ్ ఆదేశాల ప్రకారము ఎస్సీలకు జనాభా నిష్పత్తి ప్రకారం 2,30,132 కోట్లు కేటాయించాల్సి ఉండగా 1,68,478 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఈ కేటాయించిన బడ్జెట్లో రూ.62,150 కోట్లు మాత్రమే నేరుగా ఉపయోగపడే పథకాలకిచ్చి మిగతా నిధులు సాధారణ పథకాలకు దారి మళ్ళించడం వలన వికసిత భారతలో దళిత ఆదివాసి సంక్షేమం ప్రశ్నార్ధకమే నన్నారు. ఎస్టీలకు కూడా కేటాయించిన 129250 కోట్లలో 51,492 మాత్రమే నేరుగా ఎస్టీలకు ఉపయోగపడే పథకాలకిచ్చి మిగతా నిధులన్నీ సాధారణ పథకాలకు కేటాయించారు. నేరుగా ఎస్టీలకు వుయోగపడని హైవేలు, ఇతర నిర్మాణాలకు 15,430 కోట్లు ఎస్టీ బడ్జెట్‌లో కేటాయించడం జరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీల అత్యాచారాల నిరోధక చట్టం అమలకు గత సంవత్సరము కంటే నిధులను తగ్గించి 463 కోట్లు కేటాయించారని. పెరుగుతున్న అత్యాచారాలు, వివిధ కోర్టులో పెండింగ్‌లో వున్న కేసుల పరిష్కరించడానికి అనుగుణంగా ఈ నిధులు కేటాయింపులు లేవన్నారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లో గత సంవత్సరం కంటే నిధులు తగ్గించి 5900 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. నేషనల్ సఫారీ కర్మచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు జీరో పాయింట్ జీరో వన్ కోట్లలో కేటాయించడం విచారకరం ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరము కంటే 976 కోట్లు అదనంగా పెంచారన్నారు. గ్రామీణ నిరుద్యోగాన్ని తగ్గించడానికి ఉపాధి కూలీల అరికట్టడానికి ఇది ఏ మాత్రమూ చాలదన్నారు.

ఆంధ్రకు అన్యాయం : ముఖ్యంగా బీహార్ కు బడ్జెట్లో బోనంజా ఇచ్చి, ఆంధ్రులకు మొండ చేయి చూపించారని. విజయవాడ, విశాఖపట్నంలకు మెట్రో లైన్ ప్రస్తావన లేదన్నారు. కొత్త పరిశ్రమల ప్రస్తావన లేదు, అమరావతికి పోలవరానికి, స్టీల్ ప్లాంట్ కు అప్పుల ద్వారా సహాయమే తప్ప మూల నిధి సహాయ ప్రస్తావన ఎక్కడా లేదన్నారు. విభజన హామీలను అమలు కోసం నిర్దిష్టమైన చర్యలు ఈ బడ్జెట్ లో లేవని. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కనిపించకపోవడం బాధాకరమన్నారు. కావున ఈ బడ్జెట్ అంచనాలను సవరించి పేదలకు దళిత ఆదివాసీలకు ఆర్థిక అభివృద్ధికి సహాయపడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డొమెస్టిక్ వర్కర్స్ కోఆర్డినేటర్ కోరుకొండ వరలక్ష్మి , డి.బి.ఎస్.యు. జిల్లా నాయకులు వంగలపూడి కార్తీక్, దళిత మహిళ విభాగం కన్వీనర్ బెల్లాన రమ్య, దళిత ఐక్యవేదిక నాయకురాలు పలికల లక్ష్మి, రాయి శోభ తదితర్లు పాల్గొన్నారు.

గ్రంథాలయ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకురావాలి

చైర్మన్‌కు వినతిపత్రం అందజేసిన జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఉపాధ్యక్షులు కె.దయానంద్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన గోనుగుంట్ల కోటేశ్వరరావును జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఉపాధ్యక్షులు కె.దయానంద్ గుంటూరులో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేసారు. రాష్ట్రంలో గ్రంథాలయ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకునిరావాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొన్ని సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకుని వెళ్లారు. ప్రధానంగా జిల్లాలో 40 శాఖా గ్రంథాలయాలు, 70 వరకు పుస్తక పంపిణి కేంద్రాలున్నాయని కానీ గ్రంథాలయాధికారులు మాత్రం కొన్ని చోట్ల మాత్రమే వున్నారని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించబడ్డ వారు ఎక్కువ మంది ఉండడం అది కూడా రెండు మూడు లైబ్రరీలు ఒక్కరే చూడాల్సి వస్తుందని అన్నారు. పంచాయతీ, మున్సిపాలిటీల నుండి గ్రంథాలయ సంస్థకు రావాల్సిన సెస్ పూర్తిస్థాయిలో రాకపోవడం కారణంగా సెస్ బకాయిలు పెరిగిపోతున్నాయని దీంతో గ్రంథాలయాల అభివృద్ధి కుంటుపడుతుందని చైర్మన్ దృష్టికి తీసుకుని వచ్చారు. గ్రంథాలయ సెస్ పూర్తిస్థాయిలో వసూలయ్యేలా చూడాలని కోరారు. జిల్లాలో 14 శాఖా గ్రంథాలయాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయని, మిగిలినవి కొన్ని అద్దె భవనాల్లోనూ, కొన్ని దాతల సహకారంతో కొనసాగుతున్నాయని అన్నారు. అన్ని విద్యాసంస్థల్లోనూ గ్రంథాలయ అధికారి తప్పనిసరిగా ఉండేలా చూడాలని కోరారు. గ్రంథాలయాలకు పుస్తకాల కొరత లేకుండా చూడాలని చైర్మన్ ను కోరారు.

మా కష్టాన్ని దోచుకుంటున్నారు.. న్యాయం చేయండి మహాప్రభో..

ఫుడ్ పార్క్ కార్మికుల ఆందోళన

విశాలాంధ్ర-చీపురుపల్లి : చెమటూర్చి కష్టపడుతున్న తన కష్టాన్ని గోడౌన్ నిర్వాహకులు నిలువునా దోచుకుంటున్నారని చీపురుపల్లి మండలం పత్తికాయ వలస వద్దగల ఫుడ్ పార్క్ గూడెం కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి తమకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా మంగళవారం పట్టికవలస వద్ద గల గోడౌన్ ముందు నిరసన తెలుపుతూ లారీలను నిలిపివేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఎలా తరబడి పరిష్కారమునకు నోచుకోకుండా మిగిలిన తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మంగళవారం కార్మికులు విలేకరులతో మాట్లాడుతూ 2018వ సంవత్సరము నుండి గోదాం ఏర్పాట్లు అయినా నాటి నుండి సుమారు 150 కుటుంబాల వారము ఇదే గోడౌన్ లో పని చేసుకుంటూ జీవనాధారం కొనసాగిస్తున్నామని వివరించారు. ఫుడ్ పార్క్ పరిసరాలలో గల పత్తి కావాలి సార్ పాలవలస బగరపేట లింగాలవలస తదితర గ్రామాలకు చెందిన 150 మంది కుటుంబాలు ఇదే గోడౌన్ పై ఆధారపడి కుటుంబాలతో జీవనాధారం పొందుతున్నామన్నారు. ప్రజా పంపిణీకి అవసరమైన బియ్యాన్ని లారీల నుండి అమలు చేయడం లోడింగ్ చేయడం వంటి పనులను నిర్వహిస్తున్న మన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఒక లారీ లోడింగ్ అన్లోడింగ్,9.500 చెల్లించాల్సి ఉన్నప్పటికీ పాము పనులు చేరే సమయానికి 2022 నాటికి 3270 రూపాయలు మాత్రమే చెల్లించేవారు అన్నారు. తమ కష్టానికి తగిన ప్రతిఫలాన్ని చెల్లించాలంటూ గతంలో డిమాండ్ చేయడంతో ఆ మొత్తాన్ని ఐదువేల రూపాయలకు పెంచారని కార్మికులు వివరించారు. విజయనగరం వద్ద గల కెఎల్ పురం, గజపతినగరం, కాపు సంభాము, రాజాం ప్రాంతాలలో గల ఫుట్ కార్పొరేషన్ గోడౌన్లలో ఒక లారీ లోడు అన్లోడింగ్ కి లోడింగ్ నాకు 6500 చెల్లిస్తున్నప్పటికీ ఇక్కడ కూడా నిర్వాహకులు 5000 రూపాయలు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని వారు ఆరోపించారు. మిగిలిన ప్రాంతాల మాదిరికే పత్రిక వలస గోడౌన్ వద్ద కూడా 6500 పెంచాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు కార్మికులు తెలిపారు. అంతేకాకుండా ఒక స్టేజ్ నకు 1800 రూపాయలు చొప్పున తమ పరిధిలో కూడా 120 స్టేజ్ లకు డబ్బులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ కార్మికులకు రాకుండా దోచుకుంటున్నారన్నారు. కరణాల బిల్లు రూపంలో సుమారు ఐదు రూపాయలు రావాల్సి ఉండగా వాటిని కూడా గోడౌన్ యాజమాన్యం చెల్లించడం లేదన్నారు. ప్రజా కంపెనీ బియ్యానికి సంబంధించి లోడింగ్ అన్లోడింగ్ సమయాల్లో చెల్లించవలసిన బిల్లింగ్ కూడా కార్మికులకు అందజేయడం లేదన్నారు. రోజంతా కష్టపడితే నాలుగు నుండి 500 రూపాయల కూలి కూలి డబ్బులు మాత్రమే గిట్టుబాటు అవుతున్నాయి అన్నారు. పనిచేసే ప్రాంతంలో ఇటువంటి ప్రమాదాలు జరిగిన కార్మికుల కనీసం యాజమాన్యం పట్టించుకోవడంలేదని కార్మికులు ఆరోపించారు. కార్మిక మేస్త్రీ వద్ద గల కొద్దిపాటి నిధులతోనే ఆసుపత్రి ఖర్చులు కూడా భరించాల్సి వస్తుంది అన్నారు. ఇదిలా ఉండగా జొన్నల సీజన్ ప్రారంభం కావడంతో మిగిలిన గోడౌన్లలో లోడింగ్నకు 12 రూపాయలు అన్లోడింగ్ నాకు 12 రూపాయలు చెల్లిస్తుండగా నాలుగు రూపాయలు మాత్రమే చెల్లిస్తామంటూ, నచ్చకపోతే పని మానేయాలంటూ యాజమాన్యం తమపై ఒత్తిడి తెస్తుందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికంగా గల తమను వీధిలో నుంచి తప్పించి ఇతర ప్రాంతాల నుండి కార్మికులను రప్పిస్తే తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా కార్మికులు హెచ్చరించారు. గోడౌన్ యాజమాన్యం రామరాజు అందుబాటులో లేకపోయినప్పటికీ ఇన్చార్జిగా అక్కడ విధులు నిర్వహిస్తున్న రాము అనే ఇన్చార్జినకు తమ సమస్యలు విన్నవించుకున్నప్పటికీ కనీసం పట్టించుకోవడంలేదని కార్మికులు ఆరోపించారు. గోడౌన్ యాజమాన్యం ముందు వైఖరి కారణంగా సుమారు 150 కుటుంబాలు జీవనాధారం లేక రోడ్డున పడే ప్రమాదం ఉందని ఈ సందర్భంగా కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. పాలకులు అధికారులు తమ సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా కార్మికులు కోరారు.

వివరణ : కార్మికుల సమస్యలకు సంబంధించి గోదాం ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న రాము అనే ఇన్చార్జిని వివరణ కోరగా గోడౌన్‌లో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించి రెండు నెలల క్రితం కాంట్రాక్ట్ ఒప్పందం కుదిరిందని, ఒప్పందం కుదిరిన మేరకే డబ్బులు చెల్లిస్తున్నామన్నారు.

పోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ పరిశీలన

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో గల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంను విజయనగరం ఆర్డీఓ దాట్ల కీర్తి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 27న జరగబోయే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. అలాగే పోలింగ్ రోజున అన్ని సౌకర్యాలు కల్పించాలని ఏటువంటి అసంఘటనలకు తావు లేకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట వేపాడ మండల డిప్యూటీ తహశీల్దార్ కే.సన్యాసినాయుడు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంట్యాడ : ఫిబ్రవరి నెలలో జరగబోవు ఉపాధ్యాయ

పట్టభద్రుల శాసనమండలి యొక్క పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీవో దాట్ల కీర్తి మంగళవారము ఉదయము గంట్యాడ గ్రామంలో గల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పోలింగ్ సందర్భంగా కేంద్రంలో తాగునీరు విద్యుత్తు టాయిలెట్లు తదితర భౌతిక సదుపాయాలపై ఆరా తీసి అవసరమైన మరికొన్ని సూచనలను చేశారు వీరుతోపాటు తహసీల్దార్ నీలకంఠేశ్వర రెడ్డి బిఎల్వోలు పాఠశాల హెచ్ఎం పాల్గొన్నారు.

జంక్షన్‌లలో లైట్లు వెలగక పొగమంచుతో ప్రమాదం

విశాలాంధ్ర-రాజాం : చిలకపాలెం - రామభద్రపురం ప్రధాన రహదారిలో ఉన్న రాజాం ప్రధాన రహదారి అయినటువంటి అంబేద్కర్ జంక్షన్, బొబ్బిలి జంక్షన్ లో వెలిగే జంక్షన్ హెడ్ లైట్స్ (200 వాల్ట్స్) గత కొద్ది రోజులుగా వెలగడం లేదు. జంక్షన్లో చుట్టుపక్కల దుకాణాలు రాత్రి పది గంటల వరకు తెరిచి ఉండడంతో దుకాణాల లైటింగ్ కొంతమేరకు వెలుతురు ఉంటుంది. ఆ తరువాత నుండి ఉదయం వరకు ఆ ప్రాంతాలలో చీకటిగా ఉంటుంది. రాత్రి సమయంలో అనేక వాహన దారులు రాకపోకలు సాగిస్తూ ఉంటుంటారు. అలాంటి సమయంలో వెలుతురు లేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని ఆందోళన వ్యక్తమవుతుంది. కొద్ది నెలల క్రితం బొబ్బిలి జంక్షన్లో ఒక బొగ్గు లోడుతో వస్తున్న ట్రాలీ ఒకటి లైటింగ్ లేక డివైడర్ స్తంభానికి ఢీకొని బోల్తా పడింది. ఈ మధ్యకాలంలో విపరీతంగా పొగమంచు కురుస్తూ ఉండడంతో ఆచీకటిలో ఎప్పుడు ఏప్రమాదం ముంచుకొస్తుందోనని ఆ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ ఇన్చార్జి ఏఈ దీపిక ని వివరణ కోరగా ప్రస్తుతం 200 వాల్ట్స్ లైట్లు స్టాకు లేదని స్టాక్ వచ్చిన వెంటనే ఈ లైట్లు వెలిగేటట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ఈ లైట్లు వెలిగేటట్లు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

10వ తరగతి విద్యార్థుల శతశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

మండల విద్యాశాఖ అధికారులు

విశాలాంధ్ర-వేపాడ : 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 10వ తరగతి విద్యార్థుల శత శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారులు ఎన్.నాగభూషణరావు, పి.బాల భాస్కరరావులు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన శివారు బక్కు నాయుడుపేటలో గల కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను వారు సందర్శించారు.ఈ సందర్భంగా పాటశాల పరిసరాలు తరగతి గదులు, స్టోర్ రూమ్,వంటగది మొదలగునవి పరిశీలించిన అంతరం 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న100 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి,సెల్ఫ్ టెస్ట్,డైలీ స్టడీ అవర్స్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే చక్కని ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని మంచి ఫలితాలు సాధించాలని తెలియ జేశారు.అంతరం ఉపాధ్యాయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత కొరకు కృషి చేయాలని సూచించారు.అలాగే మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి కిరణ్మయి, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

ప్రభుత్వ క్యాన్సర్ వైద్యురాలను సన్మానించిన మాతృభూమి సేవ సంఘం సభ్యులు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా విజయనగరం మహారాజ హాస్పిటల్ లో క్యాన్సర్ వైద్యునిపుణురాలుగా పనిచేస్తున్న డాక్టర్ పి విజయలక్ష్మి నీ సన్మానించిన మాతృభూమి సేవ సంఘం ఈ సందర్భంగా డాక్టర్ పి విజయ లక్ష్మి మాట్లాడుతూ క్యాన్సరు వ్యాధి వచ్చిన వారు మానసికంగా కృంగిపోయి త్వరగా క్షీణిస్తున్నారని క్యాన్సరు వ్యాధి వచ్చిన వారు భయపడకుండా మనోధైర్యంతో వైద్యంకు సహకరిస్తే వ్యాధి నుంచి కోలుకోవడానికి అవకాశాలు ఉంటాయని మన ఉత్తరాంధ్ర జిల్లాలో ఎక్కువగా వచ్చే నోటి క్యాన్సరు, రొమ్ము క్యాన్సరు గర్భాశయ క్యాన్సరు అవగాహన లోపం వల్ల ఎక్కువ వస్తున్నాయని ప్రజలకు పెద్ద ఎత్తున క్యాన్సర్ వేద పై అవగాహన కల్పిస్తే క్యాన్సర్ ను తొలిదశలోనే గుర్తించి నివారించవచ్చని అన్నారు ఈ సందర్భంగా మాతృభూమి సేవ సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు మాట్లాడుతూ డాక్టర్ విజయలక్ష్మి గారు ప్రభుత్వ హాస్పిటల్లో అందిస్తున్న సేవల్ని గుర్తిస్తూ నా వంతు బాధ్యతగా సన్మానించడం జరిగిందని వైద్యులే దేవుళ్ళని భావించే భారతదేశంలో యువ వైద్యులు అందరూ కూడా వచ్చే రోగాలకు వైద్యం చేయడమే మా బాధ్యత అనుకోకుండా ప్రజలు రోగాలు గురకకుండా అవగాహన కల్పించే బాధ్యత తీసుకోవాలని మీతో పాటు ప్రజాసంఘాలు అన్నీ కూడా ప్రజలకు ఆరోగ్యం మీద అవగాహన కల్పిస్తూ పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు ఈ సందర్భంగా హ్యాండ్ సొసైటీ సొంగ మనోజ్ మాట్లాడుతూ విజయనగరం జిల్లాకు ప్రభుత్వ హాస్పిటల్ కావాలని జిల్లా పౌరవేదిక అధ్యక్షులు బిశెట్టి బాబ్జి చేస్తున్న ప్రయత్నంకి ప్రభుత్వం సహకరించి జిల్లాకు ప్రభుత్వ క్యాన్సర్ హాస్పిటల్ వస్తే ఎనుకబడిన జిల్లా ప్రజలకు ఇలాంటి మంచి డాక్టర్లు అందుబాటులోకి వస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు లోపేటి కళ్యాణ్, విజయనగరం గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు సురేంద్ర, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

రథసప్తమి వేడుకలలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రథసప్తమి పర్వదినాన వేద పండితుల సమక్షంలో. జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైసిపి జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తన స్వగృహమైన సిరి సహస్రవైసింగ్ ప్యాలస్ నందు తన కుటుంబ సభ్యులతో ప్రత్యక్ష దైవమైన సూర్యనారాయణ మూర్తి పూజలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యనారాయణమూర్తి కరుణాకటాక్షాలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నామన్నారు.

పుష్పాలంకరణలో పైడితల్లి అమ్మవారు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లి అమ్మవారి చదురు, వనం దేవాలయాల వద్ద మంగళవారం కావడంతో భక్తులు పోటెత్తారు. ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారి కిస్నపనంనిర్వహించారు.అనంతరం గులాబీ, చామంతి, కాగడా మల్లె పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. రథసప్తమి పర్వదినం సందర్భంగా సుదూర ప్రాంతాల్లో ఉండే భక్తుల సైతం ఉదయం నుండే దేవాలయాల వద్దకు విచ్చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం అధికారులు చర్యలు చేపట్టారు.

ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలి

జిల్లా సమాఖ్య ద్వారా కషాయాల విక్రయం

కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర -విజయనగరం: జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఖరీఫ్ 2025లో ప్రకృతి వ్యవసాయ ప్రణాళికపై కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారుతో సంయుక్త సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న ప్రకృతి సేద్యం, దాని విస్తరణ, ఆవశ్యకత, ఉపయోగాలు, నూతన ప్రయోగాలు తదితర అంశాలపై చర్చించారు. వ్యవసాయశాఖ జెడి విటి రామారావు, ఎపి కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఆనందరావు మాట్లాడుతూ, జిల్లాలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను సామాన్య రైతులకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. దీనికోసం వారికి సులువుగా అర్ధమయ్యే పద్ధతుల్లో, సులభమైన పదాలను అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలోని 27 మండలాల్లో 54 యూనిట్లు ఉన్నాయని, 220 గ్రామ పంచాయితీల్లో ప్రకృతి సేద్యం జరుగుతోందని చెప్పారు. ఈ గ్రామాల్లోని 9716 మహిళా సంఘాలు భాగస్వామ్యం అవ్వగా, ఈ సంఘాల్లోని మొత్తం 1,12, 151 మంది సభ్యులు ఉన్నప్పటికీ, కేవలం 59,279 మంది మహిళలు మాత్రమే సుమారు 80వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించడం గానీ, అనుసరించడానికి ముందుకు రావడం గానీ జరిగిందని తెలిపారు. మిగిలిన వారందరూ ప్రకృతి వ్యవసాయం చేసేవిధంగా వారిని చైతన్యపరచాలని సూచించారు. ప్రస్తుతం 28 శాతంగా ఉన్న వీరి సంఖ్య కనీసం 40 శాతానికి చేర్చేవిధంగా ఖరీఫ్ నాటికి ప్రణాళికను రూపొందించాలన్నారు. దీనికోసం విస్తృత స్థాయిలో అవగాహనా కార్యక్రమాలను రూపొందించాలని, దీనికోసం సమగ్ర ప్రణాళికను తయారు చేయాలని సూచించారు. త్వరలో ప్రారంభం కానున్న సర్వేలో పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయానికి కావాల్సిన జీవామృతం, కషాయాలు, ఇతర రసాలను అందరికీ తయారు చేయడం సాధ్యం కాకపోవడం వల్ల, కొంతమంది రైతులు ఈ పద్ధతికి దూరంగా ఉంటున్నారన్న అభిప్రాయం సమావేశంలో వ్యక్తమయ్యింది. దీనికి పరిష్కారంగా జిల్లా సమాఖ్య ద్వారా అవసరమైన కషాయాలు, రసాలు, పిఎండిఎస్ కిట్లను జిల్లా సమాఖ్య ద్వారా తయారు చేయించి, రైతులకు విక్రయించాలని కలెక్టర్ సూచించారు. మే నెల నాటికి ఈ ఉత్పత్తులను అందుబాటులో ఉంచాలని డిఆర్‌డిఏ పిడి కల్యాణచక్రవర్తిని ఆదేశించారు. తరువాత దశలో విత్తనాల ఉత్పత్తి గుర్తించి కూడా యోచించాలని సూచించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం అమలుకు ఒక్కో మండలం నుంచి రెండు గ్రామైక్య సంఘాలను త్వరగా ఎంపిక చేయాలని, శాఖాపరంగా ఉన్న 47 ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల్లో ఆసక్తి, ఉత్సాహం కల్గించడం ద్వారా ఈ వ్యవసాయ విధానానికి ఎక్కువ మంది రైతులను ఆకర్షించాలని, వచ్చే ఏడాది అదనంగా కనీసం 36,000 మంది రైతులచేత ప్రకృతి సేద్య విధానాన్ని అవలంభింపజేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జెడిఏ విటి రామారావు, డిఆర్డిఏ పిడి కల్యాణచక్రవర్తి, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, మైక్రో ఇరిగేషన్ పిడి లక్ష్మీనారాయణ, డిపిఎం ఆనందరావు, ఏడిఏలు, ఏఓలు, ఏపిఎంలు, హెచ్ఓలు పాల్గొన్నారు.

పాఠశాల సమయంలో విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని ఆకుల సీతంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శిధిలావస్థకు చేరుకోవడంతో పాఠశాల నిర్వహణ సమయంలో విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల విద్యాశాఖ అధికారులు ఎన్ నాగభూషణ రావు,పి.బాల భాస్కర రావులు ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం ఆకుల సీతంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా శిధిలావస్థలో ఉన్న పాఠశాల భవనమును పరిశీలించి విద్యార్థులు శిధిలమైన భవనం వైపు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కిచెన్ గార్డెన్‌ను పరిశీలించారు.అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకమును పరిశీలించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చిరంజీవి పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై శ్రీనివాసుడు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : రథసప్తమి (సూర్య జయంతి) సందర్భంగా మంగళవారం పట్టణంలోని రింగ్ రోడ్ శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీస్వామివారికి ఉదయం సుప్రభాత సేవ, అనంతరం ఆలయప్రధాన అర్చకులు పీసపాటి శ్రీమన్నారాయణాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సూర్య దేవుని పూజించి భక్తులకు సూర్యతీర్థం ఇచ్చారు. పరమాన్నం భక్తులకు వితరణ చేశారు. ఆరోగ్యప్రదాత సూర్య భగవానుని ఆరాధిస్తూ ఆలయ ప్రాంగణంలో అర్ఘ్యం సమర్పించారు. సూర్య నమస్కారాలు చేసారు. భక్తులు ఆదిత్యహృదయం పారాయణ చేసారు. అనంతరంప్రత్యేక పూల అలంకరణలు చేసిన రథంపై సూర్య ప్రభ వాహనంగా శ్రీ స్వామి వారి ఉత్సవమూర్తిని నిలిపి తిరువీధోత్సవం నిర్వహించారు. శ్రీ శ్రీనివాస సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవాయిద్యాలనడుమ నిర్వహించిన ఈ ఉత్సవంలో వేదపండితులు పీసపాటి సంపత్కుమార ఆచార్యులు, అర్చకులు, సేవా సంఘం కార్యదర్శి చెరుకూరి శ్రీధర్, స్వచ్ఛంద సేవకులు ఎస్.అచ్చిరెడ్డి, వికాస తరంగిణి సభ్యులు, సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు. పలువీధులలో శ్రీ స్వామి వారికి భక్తులు కొబ్బరికాయలు, పండ్లు, పూలు సమర్పించి నీరాజనాలు ఇచ్చారు.

కంప్యూటరీకరణ పూర్తయిన వెంటనే రెగ్యులర్ కార్యకలాపాలను నిర్వహించాలి

డీసీఓ రమేష్

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో కంప్యూటరీకరణ పూర్తయిన వెంటనే రెగ్యులర్ కార్యకలాపాలను నిర్వహించాలని జిల్లా సహకార అధికారి పి రమేష్ చెప్పారు. పిఎసిఎస్ కంప్యూటరైజేషన్ లో భాగంగా కంప్యూటరీకరణ అమలు పై ఉమ్మడి విజయనగరం జిల్లాలో 95 సొసైటీలకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలను ఆప్కాబ్ సిటిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలో పది సొసైటీలకు చొప్పున శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా డీసీసీబీ సమావేశ మందిరంలో జరిగిన శిక్షణా తరగతులనుద్దేశించిన రమేష్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో రైతాంగానికి మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ సిహెచ్ ఉమామహేశ్వరరావు, జీఎం కెవిఎన్ ఆర్ సత్యనారాయణ, డీసీసీబీ డీజీఎం బిఎస్ఎస్ ప్రసాద్, డిపిడిఎం మోహన్ తదితరులు పాల్గొన్నారు.